జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం | 2 | మార్చి | 2025 ◆ పేజీలు : 6

## ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రం సందర్శించిన కలెక్టర్



*కరీంనగర్ బ్యూరో, మార్చి 01, (ప్రజాజ్యోతి)*

కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో గల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం సందర్శించారు. కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. కౌంటింగ్ కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన పిజియన్ బాక్స్ లను, సిసి కెమెరాలని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 3 నుండి జరగబోయే కౌంటింగ్ కోసం మైక్రో అబ్జర్వర్లు, సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రాడ్యుయేట్ ఓట్ల కోసం మొత్తం

మిగతా 2 లో...



2 లో..

### మార్చి 15 లోపు బ్యాంకు లింకేజీ...

# ఋణ లక్ష్యాలను పూర్తి చేయాలి

ఎన్.పి.ఏ ను 1% లోపు తగ్గించేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు

వి-హబ్ ద్వారా శిక్షణ అందించేందుకు 100 మహిళలను ఎంపిక చేయాలి

విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు అందించేందుకు చర్యలు

డి.ఆర్.డి.ఏ, సే సిబ్బంది పని తీరు పై సంబంధిత డి.పి.ఎం.లు, లు, ఏపీ.ఎం, లతో రివ్యూ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



## ప్రజాక్షేత్రంలో ఉంటూ సమస్యల పై పోరాడండి...

ప్రజలంతా మన వైపే ఉన్నారు....

కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటా

కష్టపడి పని చేస్తే రాబోయే అన్ని ఎన్నికల్లో విజయం మనదే

నియోజకవర్గ ముఖ్య కార్యకరల సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

*హుజురాబాద్, మార్చి 1, ప్రజాజ్యోతి*

నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం హుజురాబాద్ కెసి క్యాంపు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమలాపూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడవకముందే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలు నెరవేర్చడంలో పూర్తిస్థాయిలో విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై విసుకు చెందిన

మిగతా 2 లో...

## డోంట్ వర్రీ... వార్ వన్ సైడ్, గెలుపు మనదే

సంబరాలకు సిద్ధం కండి... కాంగ్రెస్ శ్రేణులకు వివిఎన్ఆర్ పిలుపు

గెలుపుపై నరేందర్ రెడ్డి భరోసా



2 లో...

## దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరెట్ చేయాలి

నూతన దివ్యాంగులకు మీ సేవా ద్వారా యూ.డి.ఐ.డి కార్డు దరఖాస్తు

సదెరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి దివ్యాంగులకు డి.ఆర్.డి.ఓ లు యూ.డి.ఐ.డి జనరెట్ చేయాలి

మార్చి 01 నుంచి సదెరం సర్టిఫికెట్ విధానానికి స్వస్తి... నూతనంగా యూ.డీ.ఐ.డి కార్డుల జారీ

యూ.డి.ఐ.డి కార్డుల దివ్యాంగులకు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉపయోగపడుతాయి

సోలార్ విద్యుత్ ప్లాంట్ల డిపిఆర్ లను తయారు చేయాలి

యూనిక్ డిసేబులిటీ ఐ.డి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సేర్ప్ సీఈవో దివ్య దేవరాజన్

*జగిత్యాల బ్యూరో మార్చి 01 ప్రజా జ్యోతి:*

ప్రతి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరెట్ చేయాలని పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య అన్నారు. శనివారం సేర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై జిల్లా కలెక్టర్ లతో



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ★ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. సేర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదలు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరన్ సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీకు బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని అన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన

మిగతా 2 లో...

## ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రం సందర్శించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి...)

21 టేబుళ్లు, టీచర్స్ 14 టేబుల్లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి టేబుల్ వద్ద మైక్రో అబ్జర్వర్, సూపర్వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు విధులు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియకు సుదీర్ఘ సమయం పట్టే అవకాశం ఉన్నందున కౌంటింగ్ సిబ్బంది 3 షిఫ్ట్ లలో విధులు నిర్వహిస్తారని వెల్లడించారు. ఈ సందర్భనలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మీ కిరణ్, ఆర్డీఓ మహేశ్వర్ పాల్గొన్నారు.

## ప్రజాక్షేత్రంలో ఉంటూ సమస్యల పై పోరాడండి...

**హుజురాబాద్, మార్చి 1, ప్రజాజ్యోతి**

తెలంగాణ ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడం లేదని, వాటి అమలు కోసం ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు నిలదీయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై నిలదీస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల పై కేసులు పెడుతున్నారని, ప్రజా ప్రతినిధులను అక్రమంగా అరెస్టు చేసినప్పుడు నియోజకవర్గ మొత్తం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనకోసం కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. వారికి ఏ ఆపద వచ్చిన తాను కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఇకపై రాబోయే ప్రతి ఎన్నికల్లో నాయకులంతా కష్టపడి పని చేస్తే విజయం తప్పక మనదే అవుతుందన్నారు. ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను కూడా ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అలాగే మార్చి 10వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో వివిధ కమిటీలు వేయాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన వారికి అండగా ఉంటూ రాబోయే ఏ ఎన్నికలోనైనా వారందరి కోసం ముందుండి గెలిపించుకునే బాధ్యత తనదని అన్నారు. వేరువేరుగా జరిగిన ఈ సమావేశాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తిరుపతి రావు, సత్య నారాయణ రావు, పిఎస్సిఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, మాజీ జడ్పీటీసీ లు లక్ష్మణ్ రావు, నవీన్ కృష్ణప్రసాద్ మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీలతో పాటు కమలాపూర్ మండలంలోని ఉప్పలపల్లి, ఉప్పల్, దేశరజ్ పల్లి, కాన్పర్తి, చంబున్ పల్లి, భీంపల్లి, కన్నూర్, కొత్తపల్లి, గుండెడ్, మర్రిపల్లి, మర్రిపల్లి గూడెం, వంగపల్లి, పంగిడిపల్లి, గూడూరు, అంబాల, శ్రీరాములపల్లి, గునీపర్తి, మాదన్నపేట్, శనిగరం, గోపాల్ పూర్, లక్ష్మిపూర్, నెరేళ్ళ, కమలపూర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం డైరీ , నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**జగిత్యాల మార్చి 01 ప్రజా జ్యోతి:**

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో శనివారం తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అనుబంధం అయిన తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం తరపున టీఎన్జీవోస్ యొక్క డైరీ మరియు నూతన క్యాలెండర్ ను జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ఆవిష్కరించారు. జగిత్యాల జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మరియు అమరేందర్ రెడ్డి కార్యదర్శి మరియు శాఖ ఉద్యోగులకు డైరీ మరియు క్యాలెండర్ ను పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించినప్పుడే మన యొక్క ఉద్యోగ జీవితాలకు సార్థకత ఉంటుందని తెలిపారు. ఉద్యోగులు సమయపాలన పాటించి విధులు సక్రమంగా నిర్వర్తించవలెనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖలోని ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డాక్టర్ ఎండి సంయుద్దీన్ మరియు డిప్యూటీ డిఎంహెచ్ఓ ఎం శ్రీనివాస్ ఎమ్ హెచ్ ఎం ప్రోగ్రాం ఆఫీసర్ జైపాల్ రెడ్డి ,మరియు డాక్టర్ శ్రీనివాస్ , ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అర్చన , జగిత్యాల జిల్లా టిఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎనుగంటి రాజేశం, కార్యదర్శి కుతుబుద్దీన్ , డిపిఓ రవీందర్ , ఏ ఎం ఓ సత్యనారాయణ , హెల్త్ ఎడ్యుకేటర్ భూమేశ్వర్ శంకర్ , సూపర్వైజర్లు మురళీధర్ ,శ్రీనివాస్ , మల్లేశం ,మహేందర్ ,బొమ్లాల్ ,వినయ్ ,సాయి కృష్ణ శ్రదితరులు పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా టిఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎనుగంటి రాజేశం, కార్యదర్శి కుతుబుద్దీన్

# మార్చి 15 లోపు బ్యాంకు లింకేజీ రుణ లక్ష్యాలను పూర్తి చేయాలి

**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి -01:**



జిల్లాలో ఉన్న మహిళా సంఘాల పని తీరు మెరుగుపరిచేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంక్ లింకేజ్ నిర్దేశించుకున్న లక్ష్యంలో ఇప్పటి వరకు 90% మేర రుణాలు పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, పెండింగ్ 10% బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ మార్చి 15 వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపెల్లి జిల్లాలో ఉన్న 1.34% ఎన్.పి.ఏ లను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్.పి.ఏ లు అధికంగా ఉన్న సీసీ లు ప్రత్యేక శ్రద్ధ వహించి నెల రోజులలో వాటిని 1% లోపు తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. స్త్రీ నిధి రుణాల రికవరీ 72% నుంచి 80% పెంచడం పై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసిన యూనిట్లు లాభదాయకంగా నడిచేలా వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద పెట్రోల్ బంక్, గ్యాస్ ఏజెన్సీ , డైరీ ఇటువంటి పెద్ద పెద్ద యూనిట్ల స్థాపనకు చర్యలు చేపట్టాలని అన్నారు. వీ- హబ్ ద్వారా శిక్షణ అందించేందుకు వీలుగా జిల్లాలో వందమంది మహిళలను సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ముత్తరం మండలంలోని మిర్చి యూనిట్ ఏర్పాటుకు మహిళా సంఘాల ద్వారా 7.5 లక్షల రూపాయల డిపాజిట్ చెల్లించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కోసం క్లాత్ వారం రోజులలో జిల్లాకు చేరుకుంటుందని, విద్యార్థుల కొలతలు సరిగ్గా తీసుకొని నాణ్యతతో కూడిన యూనిఫాం విద్యార్థులకు అందేలా మహిళా సంఘాల ద్వారా కుట్టు పని జరగాలని అన్నారు . ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు మంథని మండలంలోని సిరిపురం, శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, అడిషనల్ డిఆర్ డిఓ రవికుమార్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-

## దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరెట్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)



వైకల్య శాతంతో కూడిన సదరన్ సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి అడ్రస్ కు అందుతుందని ఆమె తెలిపారు. అందులకు విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూడిఐడి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28,2025 వరకు జారీ చేసిన సదరన్ సర్టిఫికెట్లతో చేయుట పెన్షన్, ఇతర సదుపాయాలను మన రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు తప్పనిసరి అని అన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్ ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు, సీసీలకు ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూ.డి.ఐ.డి దరఖాస్తుల నమోదు పై అవగాహన శిక్షణ అందించాలని అన్నారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వస్తువులు కల్పించాలని అన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి నూతనంగా కావాల్సిన వస్తువుల ప్రతిపాదనలు అందజేయాలని ఆమె కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరెట్ చేయాలని అన్నారు. ప్రధానమంత్రి కుసుం పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాలలో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేసే విధంగా డిపిఆర్లను తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. వ్యవసాయ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులు, ప్రధానమంత్రి కుసం పథకం వినియోగించుకొని రైతులు మహిళా సంఘాల ద్వారా నడిపేలా చిన్న చిన్న సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ. రఘువరుణ్ , ఆర్ ఎం ఓ సుమన్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డోంట్ వర్రీ... వార్ వన్ సైడ్, గెలుపు మనదే

**కరీంనగర్ బ్యూరో, మార్చి 01, (ప్రజాజ్యోతి)**

ఈనెల 27 న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ జరిగిందని. గెలుపు కాంగ్రెస్ పార్టీ దేనని ,కార్యకర్తలంతా సంబరాలకు సిద్ధంకావాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ వద్ద గల ఓ హోటల్ వద్ద కార్యకర్తలతో సరదాగా చాయ్ తాగుతూ చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందు నుండే తన ప్రచారం ఉమ్మడి నాలుగు జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లోని ఉద్యోగ, నిరుద్యోగ పట్టబద్రులను ప్రత్యక్షంగా కలిసి తాను ఎమ్మెల్సీగా గెలిస్తే ఎలాంటి ప్రణాళికతో ముందుకెళ్తానో చెప్పడం జరిగిందని. వారంతా తన అభ్యర్థనను నిన్న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత వేశారని రేపటి కౌంటింగ్ లో తాను మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనంతగా శాతం పెరిగిందని.. బిజెపి బీఎస్పీ పార్టీల అభ్యర్థులు సోషల్ మీడియా వేదికగా తన పై చేసిన ఆరోపణలను, విషప్రచారాన్ని పట్టభద్రులు నమ్మలేదని ఓటరు సైలెంట్ గా ఓటు వేసి తన పని తాను చేసుకొని వెళ్లాడని తన గెలుపును జీర్ణించుకోలేని వారే ఓడిపోతున్నాడని, మూడో స్థానానికి వెళుతున్నాడని గ్లోబల్ ప్రచారానికి తెర లేపారని మండిపడ్డారు. కోట్ల రూపాయలతో పట్టుపడ్డ. ప్రతిపక్షాలకంటే చేసింది నేరం కాదని, తాను ఫోన్ లిఫ్ట్ చేయడని తన కళాశాలలో ఫీజులు తక్కువ చేయడని విష ప్రచారం చేస్తున్నారని. అవన్నీ పట్టబద్రులు పట్టించుకోలేదని..తన ప్రచారంలో అల్ఫోర్స్ కుటుంబ సభ్యులతో పాటు, కాంగ్రెస్ శ్రేణులు అంతా కష్టపడి తనకు మద్దతుగా నిలిచారని వారందరికీ తాను రుణపడి ఉంటానని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియా గాంధీకి విజయాన్ని బహుమతి ఇస్తానని నడిపించారు.

# రైతులకు భీమా కల్పించలేని వ్యవసాయ కమిషనర్ ను విధుల నుండి తొలగించాలి

### భూపాలపట్నం రైతు గుఱ్ఱం దేవేందర్ రెడ్డి కుటుంబానికి ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం 5 లక్షలు ఎక్స్ గ్రేసియా ఇప్పించాలి

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి



**చొప్పదండి మార్చి 1 (ప్రజా జ్యోతి):**
ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన రైతు గుఱ్ఱం దేవేందర్ రెడ్డి కుటుంబానికి ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఆర్నకొండలో మండల బిజెపి అధ్యక్షుడు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దీనిపై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవ తీసుకోవాలన్నారు. దేవేందర్ రెడ్డి కి 2022 లోనే పట్టా దారు పాస్ బుక్ జారీ అయిందని తెలిపారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం 2023 లో గాని 2024 లో కానీ రైతు భీమా పథకం లో అతని పేరు నమోదు చేయటంలో నిర్లక్ష్యం చేశారన్నారు. ఆపదలో రైతు కుటుంబాలను ఆదుకునేందుకు ఉద్దేశించిన రైతు భీమా పథకం పరిహారం అందక అతని కుటుంబం ఆర్థిక ఇక్కట్లలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యానికి చొప్పదండి ఎమ్మెల్యే బాధ్యత తీసుకోవాలని అన్నారు. రైతు కుటుంబానికి ఐదులక్షల ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హత కలిగి రైతు బీమా లో నమోదు చేయించబడని రైతుల సంఖ్య ఏడున్నర లక్షలు గా ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ పల్లెల్లో ప్రతి గ్రామంలో సుమారు 50 నుంచి 100 మంది రైతులు రైతు బీమా పథకంలో నమోదు చేయబడలేదని అన్నారు. ఆకస్మాత్తుగా సదరు రైతులు ఏదైనా ప్రమాదంలో చిక్కుకుంటే వాళ్ల కుటుంబాలకు దిక్కెవరని ప్రశ్నించారు. బడ్జెట్లో రైతు బీమాకు డబ్బులు కేటాయించామని గొప్పలు చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం ఆచరణలో అర్హత ఉన్న రైతులను కూడా నమోదు చేయడంలో శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. ఏడున్నర లక్షల మంది రైతులను బీమా పథకంలో నమోదు చేయించని తెలంగాణ వ్యవసాయ కమిషనర్ను వీధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు తొట్ల తిరుపతి గుడిపాక సురేష్ ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య భూపాలపట్నం మాజీ ఉపసర్పంచ్ బైరగొని కిట్టు గౌడ్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమి రెడ్డి మొగిలి సారయ్య, ఉకంటి నరసింహారెడ్డి, దామెర మధుసూదన్ రెడ్డి ,వెంకటేష్ అఖిల్ గాండ్ల వేణు గోపాల్ ,గోపు వెంకట్ రెడ్డి , శంకర్, దూస చిరంజీవి, టంగు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పరికిపండ్ల నరహరి (ఐఏఎస్) జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, మార్చి 1, (ప్రజాజ్యోతి):**
జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో శనివారం మధ్యప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి (ఐఏఎస్) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్నపూర్ణ సేవాసమితి నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ నసీరుద్దీన్ మాట్లాడుతూ... ఉమ్మడి కరీంనగర్ జిల్లా బసంత్ నగర్ కు చెందిన పరికిపండ్ల నరహరి (ఐఏఎస్) జన్మదిన వేడుకలలో పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తూనే ఆలయ ఫౌండేషన్ సంస్థను స్థాపించి పేద ప్రజల కోసం అనేక సామాజిక కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయమన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు చదువు



కోసం ఆర్థిక సాయం అందించడంతో పాటు పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొంది పేద ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని ఆ భగవంతుడు కల్పించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సమ్మెట సదానందం, నేరెళ్ల రఘుపతి, మేకల గణేష్, కొండపాక అశోక్, అబ్బరవేన రాజు, కొంగల కుమార్, ఇంగిలే రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీవన్ లో 110 శాతం బొగ్గు ఉత్పత్తి

### వేసవి దృష్ట్యా నీటిని పొదుపుగా వాడుకోవాలి

### సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్



**గోదావరిఖని, మార్చి 1 (ప్రజాజ్యోతి)**
2025–26 ఆర్థిక సంవత్సరం ఫిబ్రవరిలో సింగరేణి ఆర్.జి 1 ఏరియాలో 110 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఆర్ జీవన్ జీఎం డి.లలిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 3,84,800 బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 4,22,869 టన్నులు సాధించినట్లు వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరం ఫిబ్రవరి వరకు 44,92,400 ఉత్పత్తి లక్ష్యానికి గాను 42,21,765 టన్నులతో 94% శాతం ఉత్పత్తి సాధించామని, చైతన్యయాత్ర లో భాగంగా ఆర్ జీవన్ జిడికె 11 ఇంక్లైన్ లో ఉత్పత్తి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం కార్మికులకు దిశానిర్దేశం చేసినట్లు గుర్తు చేశారు. చైర్మన్ ఇచ్చిన స్ఫూర్తితోనే ఉత్పత్తి లక్ష్యాలను కార్మికులు అధిగమించినట్లు చెప్పారు. ఫిబ్రవరి 19న ఒక రోజు 2800 టన్నుల రోజు వారీ బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను రికార్డు స్థాయిలో 5600 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి రికార్డ్ సృష్టించినట్లు జిఎం వెల్లడించారు. ఇదే స్ఫూర్తితో సి.ఎస్.పి లో ఒకరోజు 4 నుండి 5 రేకులను రవాణా చేశామని, రానున్న ఎండాకాలం దృష్ట్యా రామగుండం ఏరియాలోని సింగరేణి కాలనీలలో ఉద్యోగుల నివాసాలకు తాగునీటి సమస్యతలెత్తే అవకాశాలు ఉన్నందున ఉద్యోగులు సహకరించి నీటిని పొదుపుగా వాడుకోవాలని జిఎం కోరారు. ప్రత్యామ్నాయ మార్గం కోసం మూసివేసిన మేడిపల్లి ఉపరితల గని క్వారీలో స్టోర్ అయిన నీటిని కాలనీలకు సరఫరా చేసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సామాజిక భాధ్యత, స్వయం ఉపాధి కల్పనలో భాగంగా నిరుద్యోగ యువకులకు జీవనోపాధి కల్పించేందుకు స్థానిక తిలక్ నగర్ లో స్కిల్ డెవలప్ సెంటర్ లో (ఆర్ డి ఎస్ డి ఈ) రీజినల్ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలఫ్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ద్వారా ఆర్క్ అండ్ గ్యాస్ వెల్డింగ్ నెల రోజుల శిక్షణ పొందిన 30 అభ్యర్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశామని, విద్యతో పాటు వృత్తి శిక్షణలో కూడా నేర్చుకున్న వారికి జీవితంలో ఇది ఎంతగానో తోడ్పాటు అందిస్తుందన్నారు. ఈ సర్టిఫికెట్స్ పొందిన అభ్యర్థులు పలు పరిశ్రమ గాని ఎక్కడైనా సొంతంగా యూనిట్స్ నెలకొల్పుకొని జీవనోపాది పొందే అవకాశం ఉందని జిఎం తెలిపారు. జి.డి.కే ఓసి 5 ల్యాండ్ ఇష్యూస్ లలో సహకరిస్తున్న పరిసర గ్రామాల రైతులకు జిఎం కృతజ్ఞతలు తెలిపారు. వారి భూములకు సంబందించిన చెల్లింపులను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లామని, త్వరలో పరిష్కారం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. రామగుండం ఏరియాలోని నిరుద్యోగ యువకులు ఉద్యోగ అవకాశాలు లేదా ట్రైనింగ్ కోసం ఆసక్తిగల వారు జివిటిసి లో సంప్రదించాలని జిఎం సూచించారు. ఆర్.జి 1 ఏరియాలో ఇప్పటి వరకు 1837 మంది ఉద్యోగులకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయ్యారని, 1556 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించామని, 141 మందికి 25 లక్షల చొప్పున లంసమ్ అమౌంట్ తీసుకున్నారని, 14 మందికి ఎం.ఎం.సి ద్వారా నెలకు రూ.26 వేల చొప్పున ఇచ్చామని, ఇప్పటి వరకు ఆర్.జి–1 ఏరియాలో మొత్తం 1711 మందికి లబ్ది చేకూరినట్లు లలిత్ కుమార్ వివరించారు.

## జాతీయ స్థాయికి ఎంపికైన ఐపీఎస్ విద్యార్థులు




**సుల్తానాబాద్, మార్చి 01 (ప్రజా జ్యోతి):**
ఇటీవల హైదరాబాదులో విశ్వం ఎడ్యూ టేక్, గామా అధ్వర్యంలో నిర్వహించిన అబాకస్, వేదిక్ గణిత, స్పెల్ బి రాష్ట్రస్థాయి పోటీల్లో సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు హజరవ్వగా కే.మాన్వీక్ మూడవ తరగతి విద్యార్థి, ఎం రితన్య ఐదో తరగతి విద్యార్థిని, ఎం సంచిత్ రెండవ తరగతి విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల రెండవ తేదీ ఆదివారం హైదరాబాద్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ అబాకస్, స్పెల్ బి పోటీలతో విద్యార్థుల్లో నైపుణ్యత, ఆలోచన విధానం, గణితం పై మక్కువ పెరుగుతుందని అన్నారు. ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి, మార్చి 1 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హైదరాబాదులోని ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చొప్పదండిలో నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి నిధుల కేటాయించాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రిని కోరారు. పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తామని, చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి సహకారం అందజేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే సత్యం కృతజ్ఞతలు తెలిపారు.

## ఖని లో కేంద్ర బడ్జెట్ పై వర్క్ షాప్



**గోదావరిఖని, మార్చి 1 (ప్రజాజ్యోతి)**
గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ 2025–26 అవగాహన, ప్రభావం అనే అంశం పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.సంపత్ మాట్లాడుతూ 2047 నాటికి వికసిత భారత్ సాధన దృష్ట్యా వ్యవసాయం, చిన్న కుటీర పరిశ్రమలు, పెట్టుబడులు, ఎగుమతుల అనే నాలుగు అంశాల పై ప్రధానంగా బడ్జెట్ లో దృష్టిసారించారని పేర్కొన్నారు. విత్త లోటును తగ్గించుకొని మౌలిక సదుపాయాల కల్పన, పరిశోధన, అభివృద్ధి పై పెట్టుబడులు పెడితే భారత్ త్వరలోనే మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకులు ఆర్.గోపాలకృష్ణ, డాక్టర్ ఏ.లక్ష్మి నారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓఝా, అర్థ శాస్త్ర విభాగాధిపతి బి.తిరుపతి, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ సవిత, సుబ్బారావు, డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ శారదా, శ్రీదేవి, కిరణ్మయి, అజయ్, రామకృష్ణ పాల్గొన్నారు.

## పన్ను బకాయిలు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి



**చొప్పదండి, మార్చి 1 (ప్రజా జ్యోతి ):**

పట్టణంలోని మున్సిపల్ పన్ను బకాయిదారులు తమ బకాయిలు వెంటనే చెల్లించి అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కే. నాగరాజు శనివారం ఒక పత్రికా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆర్థిక సంవత్సరం 2024 – 25 ఈనెల 31 తో ముగుస్తున్నందున పన్నులు చెల్లించి రసీదు పొందాలన్నారు. ఆస్తి పన్ను, నీటి పన్ను, లైసెన్స్ ఫీజు, అడ్వర్టైజ్మెంట్ ఫీజు బకాయి దారులు పన్నులు చెల్లించాలని విస్తృతంగా ప్రచారం చేశామని పేర్కొన్నారు. డిమాండ్ నోటీసులు, ఫ్లెక్సీలు, మైకానౌన్స్మెంట్, పత్రికా ప్రకటనల ద్వారా పలుమార్లు తెలియజేశామని అన్నారు. ఇప్పటికైనా పన్నులు వెంటనే చెల్లించాలని, లేదంటే చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## రాజ్యాంగ పరిరక్షణ సదస్సును విజయవంతం చేయండి

### తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న

**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి ) మార్చి 1:**



ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మార్చి 2న గోదావరిఖని ప్రెస్ క్లబ్లో జరిగే రాజ్యాంగ పరిరక్షణ సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ పాలకులు పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతూ భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో ఉన్నారని ఆరోపించారు భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, రాజ్యాంగ విలువలను ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు మేధావులు, బుద్ధి జీవులు, విద్యావంతులు, విద్యార్థులు యువకులు, కార్మికులు కర్షకులు అందరూ ఏకమై రాజ్యాంగ రక్షణకు కంకణ బద్దులు కావలసిన అవసరం ఉందన్నారు. కాబట్టి ప్రజా సంఘాలు, కుల సంఘాలు, వామపక్షాల కార్యచరణ వేదిక ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కావున అధిక సంఖ్యలో ప్రజా సంఘాల నాయకులు వామపక్ష సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు మహిళలు మేధావులు బుద్ధి జీవులు విద్యార్థులు యువకులు కార్మికులు కర్షకులు రైతులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కారు ఢీకొని యువకుడికి గాయాలు..

**జమ్మికుంట, మార్చి 1 (ప్రజాజ్యోతి ):**



బైకుపై వెళ్తున్న యువకుడికి కారు ఢీకొని తీవ్ర గాయాలైన ఘటన ఇల్లందకుంట రైస్ మిల్లు దగ్గర చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం ఇల్లందకుంటకు చెందిన శనిగరపు రాజు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డుపై కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మిర్జాంపేట కు చెందిన కాల్వల కిషన్ రెడ్డికి కారు ఆపి డోరు తీస్తుండగా ద్విచక్ర వాహనం కారు డోర్ను ఢీకొట్టింది. దీంతో రాజు తలకు బలమైన గాయాలయ్యాయి. వైద్యం కోసం రాజును స్థానికులు ఆటోలో జమ్మికుంటకు ఆసుపత్రికి తరలించారు.

# విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు

★ పాఠశాల కరస్పాండెంట్ కంది సంధ్య వెల్లడి..

★ విద్యార్థులను ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు...

**చిగురుమామిడి మార్చి 01 (ప్రజా జ్యోతి )**

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు విస్డం హైస్కూల్ కరస్పాండెంట్ కంది సంధ్య తెలిపారు. శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని విస్డం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఏర్పాటుచేసిన వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకుంది. సైన్స్ డే ను ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కంది సంధ్య మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ పట్ల అభిలాషను పెంచుతూ, వారిలో దాగి





ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థులు ఏ రంగంలో రాణిస్తారో ఆయా రంగంలో రాణించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, మానవుని జీర్ణవ్యవస్థ, రక్త ప్రసరణ వ్యవస్థ, కణంకి సంబంధించిన ప్రాజెక్టులను, పర్యావరణ కాలుష్యం జరగడానికి గల కారణాలను ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. పాఠశాల విద్యార్థులు తయారు చేసిన వస్తువులను ప్రదర్శించగా వారిని కరస్పాండెంట్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలి శ్రీనివాస్, సైన్స్ సబ్జెక్టు టీచర్ సౌమ్య, తోటరమేష్, కంభం శ్రీనివాస్, అప్పాల రమేష్, పోలు కుమారస్వామి, ఎంద్ర రాజ్ కుమార్, బొలిశెట్టు సురేష్, మేరీ ప్రవీణ, శ్వేత, సౌజన్య ఇతర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యుపిఎస్ దుర్గయ్య పల్లె పాఠశాల ఉపాధ్యాయునికి ప్రథమ బహుమతి

**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి ) మార్చి 1:**

విశ్వ హిందీ దివస్ సందర్భంగా ఎన్ టి పి సి వారు నిర్వహించిన హిందీ కావ్య రచన, కథల రచన, వ్యాసరచన పోటీలలో యుపిఎస్ దుర్గయ్య పల్లి ఎన్ టి పి సి పాఠశాలకు చెందిన డాక్టర్ ఎస్.కె సాదిక్ పాషాకి ప్రథమ బహుమతి లభించింది. మార్చి 1వ తేదీన ఎన్టిపిసి వారు నిర్వహించిన విశ్వ హిందీ దివస్ కార్యక్రమానికి హాజరైన హిందీ మానవ వనరుల విభాగ అధ్యక్షులు అయిన విజోయ్ సిక్దర్ చేతుల మీదుగా బహుమతి పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమానికి విశేష అతిథిగా విచ్చేసిన ప్రణాళిక నిర్వహణ అధికారి చందన్ కుమార్ సామంత్ మాట్లాడుతూ హిందీ భాష ప్రపంచంలో రెండవ భాషగా వాడుకలోకి వచ్చిందని అంతర్జాతీయ భాషగా ఎదుగుతుందని ఐక్యరాజ్యసమితి భాషగా అడుగులు



వేస్తోందని ఈ సందర్భంగా వారు తెలిపినారు డాక్టర్ సాదిక్ పాషాకి వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి రావడం పట్ల పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జయరాజ్ హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు.

# టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి ), మార్చి –01:**

టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం అవుతున్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలోని నిరుద్యోగ విద్యార్థిని విద్యార్థులు ఇటీవల రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు ప్రారంభించినటువంటి నైపుణ్యాభివృద్ధి కేంద్రం టాస్క్ ద్వారా వివిధ కోర్సులకు సంబంధించి శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. వెబ్ అప్లికేషన్స్, జావా ప్రోగ్రామింగ్, పైతాన్ ప్రోగ్రామింగ్, సి ప్రోగ్రాం సి ప్లస్ ప్రోగ్రామింగ్ టాటా ప్లస్ ప్రోగ్రామింగ్, అర్థమెటిక్ అండ్ రీజనింగ్, ప్రజెంటేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్ ,టాలీ ,జిఎస్టి పై కోర్సులలో విద్యార్థులు ముఖ్యంగా ఇంజనీరింగ్ డిగ్రీ ఎంసీఏ పాలిటెక్నిక్



చదువుతున్న లేదా పూర్తి చేసిన విద్యార్థులు శిక్షణ తీసుకోవడానికి అర్హులని అన్నారు. శిక్షణపూర్తి చేసిన విద్యార్థులకు ఈ సెంటర్లోనే వివిధ బహుళ జాతి సంస్థల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు జాబ్ మేళా కూడా నిర్వహించడం జరుగుతుందని, ఇటీవల యాక్సిస్ బ్యాంక్ నిర్వహించిన జాబ్ మేళాలో మా సెంటర్లో శిక్షణ తీసుకున్న విద్యార్థులు భవాని రసజ్ఞ హేమంత్ లకు 2.4 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు లభించాయని టాస్క్ మేనేజర్ గంగ ప్రసాద్ గారు తెలిపారు . ఔత్సాహికులైన నిరుద్యోగ విద్యార్థులు అందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని, ఆసక్తి కల విద్యార్థులందరూ టాస్క్ కేంద్రానికి వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని, పెద్దపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరములకు పెద్దపల్లి ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో గల టాస్క్ ఆఫీసులో సంప్రదించగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పౌష్టిక ఆహారంతోటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు

### మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**కాల్వ శ్రీరాంపూర్, (ప్రజా జ్యోతి ), మార్చి 1**

ప్రజలు జింక్ ఫుడ్ కు దూరంగా ఉండి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో గల రీసెంట్ పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసిరు ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని శనివారం రోజున నిర్వహించారు విద్యార్థులు తయారుచేసిన సుమారు 115 వంటకాలు సూప రూలను ఆకట్టుకున్నాయి ఇలాంటి మారుమూల గ్రామాల్లో సుమారు 13 సంవత్సరాలు పాఠశాలను కొనసాగించడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్ ఏ ఎస్ ఐ నీలిమ ఉపాధ్యాయులు మమత అంజుమ్ చిత్రా నరేష్ సుప్రీం నిహారిక ఝాన్సీ సుమలత అక్షిత మౌనిక విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



*పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), మార్చి 01:* పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, పాఠశాలల మరమ్మతు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుం టూ ఏప్రిల్ లోపు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ కింద మంజూరు చేసిన సిసి రోడ్డు నిర్మాణ పనులను మార్చి 15 లోగా పూర్తి చేసి బిల్లులు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పంచాయతీరాజ్ గిరీష్‌బాబు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## విధులను పారదర్శకంగా నిర్వహిస్తూ

# మోడల్ వార్డులను తయారు చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**నూతన మున్సిపల్ చట్టం పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి**

**నూతన గ్రూప్ 4 సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





*పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), మార్చి -01:* విధులను పారదర్శకంగా నిర్వహిస్తూ మన పరిధిలోని వార్డులను మోడల్ వార్డులుగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం ఎన్టిపిసి లోని మిలీనియం ఆడిటోరియం లో నూతనంగా గ్రూప్ 4 ద్వారా ఎంపికైన వార్డ్ అధికారులు జూనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అకౌంట్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణ మున్సిపల్ చట్టం పై నూతనంగా ఎంపికైన వార్డు అధికారులు, ఇతర గ్రూప్ 4 ఉద్యోగులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వార్డులో పారిశుధ్య పనులను ప్రతి రోజు పర్యవేక్షించాలని, వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు, త్రాగు నీటి సరఫరా, వివిధ రకాల సేవలు ప్రజలకు త్వరిత గతిన అందేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.



పట్టణంలో గ్రీనరీ పెరిగేందుకు అవసరమైన చర్యలు పటిష్టంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పబ్లిక్ ప్లేసెస్ లో పారిశుధ్యం పకడ్బందీగా ఉండేలా చూడాలని, రోడ్లపై ఎక్కడ చెత్త ప్లాస్టిక్ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ తెలిపారు. వార్డులలో చేపట్టే అభివృద్ధి పనులలో నాణ్యత తగ్గకుండా పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ మాదిగ అమరులకు అంకితం

**మాదిగ హక్కుల దండోర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల**

*గోదావరిఖని, మార్చి 1 (ప్రజాజ్యోతి)*

ఎస్సీల వర్గీకరణ మాదిగ అమరవీరులకు అంకితమిస్తున్నట్లు మాదిగ హక్కుల దండోర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సమ్మయ్య పేర్కొన్నారు. శనివారం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేషన్ టి జంక్షన్ అంబేడ్కర్ విగ్రహం వద్ద చౌరస్తాలో కొవ్వొత్తులతో అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం సమయ మాట్లాడుతూ తెలబండ్ల రవి,సురేంద్ర,దామోదర, మహేష్, భారతి తదితరులు మాదిగ జాతి కోసం ప్రాణత్యాగం చేశారని తెలిపారు.మాదిగల అంతిమ లక్ష్యం ఎస్సి ఏబిసిడి వర్గీకరణ అన్నారు.సుప్రీం కోర్టు తీర్పులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేసిందని, దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేయడం అభినందనీయమన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి,వర్గీకరణ ఏకసభ్య కమిషన్, మంత్రి వర్గ సబ్ కమిటీ కు కృతజతలు తెలిపారు.మాదిగ అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తామని వెల్లడించారు.దండోర ఉమ్మడి కరీంనగర్ జిల్లా,పెద్దపెల్లి జిల్లా కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చంటి మల్లేష్,ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పులేటి శంకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి కునుకుంట్ల నారాయణ,కార్పొరేషన్ అధ్యక్షులు కోడిదిల వెంకటేష్,నాయకులు చాట్ల సందీప్,కుంటాలకిషన్,బొడ్డురవి,ఉప్పులేటి సమ్మయ్య,అడ్లూరి నగేష్,ఉప్పులేటి శేఖర్,రాకేష్,కబీర్ పాల్గొన్నారు.



## ట్రాక్టర్ బోల్తా..యువకుడి మృతి



*జమ్మికుంట, మార్చి 1, (ప్రజాజ్యోతి):* ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మృతి చెందిన ఘటన జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో జరిగింది.స్థానికుల వివరాల ప్రకారం.. జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన ఐలవేణి ప్రశాంత్ (32) ఉదయం 5 గంటలకి ఇసుక ట్రాక్టర్ నడుపుతుండగా పెద్ద టైరు పేలి ధర్మారం రోడ్డులో ఉన్న కెనాల్ కాలువలో బోల్తా పడి డ్రైవర్ ప్రశాంత్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్యతో పాటు ముగ్గురు కొడుకులు ఉన్నారు.

## మానేరు నీటిని కెనాల్ పారకం రైతులందరికీ అందించాలి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి–శీలం స్వామి**

**కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు –మెంగని మనోహర్**



*ముస్తాబాద్ మర్చి 1 (ప్రజాజ్యోతి)*

మానేరు కాలువ ద్వారా వచ్చే నీరు ముస్తాబాద్ పట్టణంలోని కెనాల్ పారకం రైతులందరికీ అందడం లేదని,వరిపోలాలు పొట్టకు వస్తున్న ఈ సమయంలో నీళ్లు ఎక్కువగా అవసరం కాబట్టి రైతులకు ఇబ్బంది కాకుండా నీటిని అందించాలని డిప్యూటీ ఎమ్మార్వో భూపేష్ రెడ్డి కి రైతులతో కలసి వినతి పత్రాన్ని అందించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి,కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ లు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మల్లన్న సాగర్ నుండి ఎగువ మానేరుకు కావలసిన స్థాయిలో నీరు వస్తున్నప్పటికీ కూడా మానేరు కెనాల్ పారకం రైతులకు మాత్రం సక్రమంగా నీటిని అందించడం లేదని,అధికారుల పర్యవేక్షణ కొరవడి రాత్రి సమయంలో కాలువల ద్వారా వచ్చే నీరు రావడంలేదని,అధికారులు నిర్లక్ష్యం వహించకుండా పర్యవేక్షకులను రాత్రి సమయాల్లో గేట్ల దగ్గర ఉంచి,నీరు చివరిదాకా వచ్చేలా చూడాలని అలాగే ముస్తాబాద్ లో ఉన్నటువంటి 19,20,20/1 తూములను బంజేసి ఈ తూముల మీదుగా తెర్లుమద్దికి నీటిని పంపిస్తున్నారని,ఇది ముస్తాబాద్ రైతులపై చూపిస్తున్న వివక్షేనని అంటూ ఇప్పుడు వరి పొట్ట సమయం కాబట్టి నీరు ఎక్కువ తాగుతుందని ఈ సమయంలో అధికారులు సక్రమంగా నీటిని అందించకుంటే వరికి నీరందక దిగుబడి రాదని,పంటలు ఎండిపోతాయని,మానేరు నుండి ఎక్కువ స్థాయిలో నీళ్లను కాలవ ద్వారా తీసుకొచ్చి ముస్తాబాద్ రైతులపై వివక్ష చూపించకుండా ముస్తాబాద్ పారకం రైతులందరికీ నీటిని అందిస్తూ ఇతర గ్రామాల పారకం రైతులకు కూడా నీటిని సంక్రమంగా అందించాలని,కావలసినన్ని నీరు మానేరులో ఉన్నందున కెనాల్ పారకం రైతుల పొలాలు ఒక్క ఎకరం ఎండినా అది ప్రభుత్వం,అధికారుల నిర్లక్ష్యం వల్లనేనని అన్నారు.ఈ కార్యక్రమంలో మిడిదొడ్డి బాలరాజు,అక్కపెల్లి నారాయణ,సుంచు దేవయ్య,శ్రీను,వెంకటి,బాలయ్య,పర్శరాములు,ఎల్లం,జిగురు మల్లేశం,జహంగీర్ పాల్గొన్నారు.

## ఇసుక డంప్ సీజ్

*కొడిమ్యాల,మార్చి 01, (ప్రజాజ్యోతి):*

అక్రమంగా నిల్వ చేసిన ఇసుక దంపును విజిలిన్స్ అధికారులు సీజ్ చేశారు.మండలం నర్సింహులపల్లి గ్రామంలో 16 ట్రిప్పుల ఇసుకను డంప్ చేశారు.నమ్మదగిన సమాచారం మేరకు జగిత్యాల విజిలెన్స్,కొడిమ్యాల పోలీసులు దాడి చేసి ఇసుకను సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు.మైనింగ్ ఏడి జైసింగ్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇసుక డంప్,అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.మైనింగ్ ఆర్ఐ సుదర్శన్,రెవిన్యూ ఆర్ఐ కరుణాకర్, హెడ్ కానిస్టేబుల్ హర్షరాజు పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా మజ్లిస్-ఇ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ 67వ దినోత్సవ వేడుకలు




**కోరుట్ల మార్చి 01 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్లవుపట్టణంలో మజ్లిస్–ఇ–ఇత్తెహాదుల్ ముస్లిమీన్ కోరుట్ల పట్టణా శాఖ ఆధ్వర్యంలో అల్ ఇండియా మజ్లిస్–ఇ–ఇత్తెహాదుల్ ముస్లిమీన్ 67వ దినోత్సవ వేడుకలుఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కోరుట్ల ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎంఏ రఫీ ఎంఐఎం పార్టీ జేండాను ఆవిష్కరణ చేశారు. అదే విధంగా కోరుట్లలో మాదాపూర్ కాలనీ 3వ వార్డు, మోమిన్ పుర 4వ వార్డులో పార్టీ సభ్యులతో కలిసి జేండను ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎంఐఎం పార్టీ ప్రధాని కార్యదర్శి అబ్దుల్ వాజిద్,పార్టీ సభ్యులు కలీం ,రహీం ,సురేష్ ముజాహిద్ ,హాఫీజ్ ఖురేషి, నిజాం, ఫయాజ్ ,సమీర్, అక్బర్ నహిద్, షకీల్ ,ఫిరోజ్ మహబూబ్ సమీర్ అలీ ,తారఖ్ ,నదీమ్, హమీద్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ను కల్సిన విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి ,మార్చి 1 ప్రజా జ్యోతి :**

హైదరాబాద్ లో శని వారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ధర్మపురి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.



# విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ కీలకం

★ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలి

★ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

★ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**కొడిమ్యాల,మార్చి 01,(ప్రజాజ్యోతి ):**

విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ చాలా కీలకమని,క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నారాయణ సూచించారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు సన్నద్ధం అవుతున్న క్రమంలో ఎలాంటి ఒత్తిడికి గురికావద్దని సూచించారు.విద్యార్థి దశలో ఇంటర్ చాలా కీలకమని,రానున్న వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించి కళాశాలకు జిల్లా స్థాయిలో మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.జిల్లా ప్రిన్సిపాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌బాబు,కళాశాల మాజీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉన్నత స్థానాలకు చేరడానికి చదువే కీలకమని, ప్రణాళిక కలిగి చదివితే విజయం తథ్యమన్నారు.ఎస్సై సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలన్నారు.గత పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి స్వయంగా పారితోషికం అందించి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## టిఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం డైరీ, నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**జగిత్యాల మార్చి 01 ప్రజా జ్యోతి:**

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో శనివారం తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అనుబంధం అయిన తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం తరపున టీఎన్జీవోస్ యొక్క డైరీ మరియు నూతన క్యాలెండర్ ను జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ఆవిష్కరించారు. జగిత్యాల జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మరియు అమరేందర్ రెడ్డి కార్యదర్శి మరియు శాఖ ఉద్యోగులకు డైరీ మరియు క్యాలెండర్ ను పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించినప్పుడే మన యొక్క ఉద్యోగ జీవితాలకు సార్థకత ఉంటుందని తెలిపారు. ఉద్యోగులు సమయపాలన పాటించి విధులు సక్రమంగా నిర్వర్తించవలెనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖలోని ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డాక్టర్ ఎండి సంయుద్దీన్ మరియు డిప్యూటీ డిఎంహెచ్ఓ ఎం శ్రీనివాస్ ఎమ్ హెచ్ ఎం ప్రోగ్రాం ఆఫీసర్ జైపాల్ రెడ్డి ,మరియు డాక్టర్ శ్రీనివాస్ , ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అర్చన ,జగిత్యాల జిల్లా టిఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎనుగంటి రాజేశం, కార్యదర్శి కుతుబుద్దీన్ , డిపిఓ రవీందర్ , ఏ ఎం ఓ సత్యనారాయణ ,హెల్త్ ఎడ్యుకేటర్ భూమేశ్వర్ శంకర్ , సూపర్వైజర్లు మురళీధర్ ,శ్రీనివాస్ , మల్లేశం ,మహేందర్ ,బొమ్మాల్ ,వినయ్ ,సాయికృష్ణ శ్రదితరులు పాల్గొన్నారు.జగిత్యాల జిల్లా టిఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎనుగంటి రాజేశం, కార్యదర్శి కుతుబుద్దీన్

